


పాక్సో కేసులో నిందితునికి
## 2 సంవత్సరాల జైలు
- 2,000 రూపాయల జరిమానా

02లో

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







30 గురువారం, ఏప్రిల్ 2026 పేజీలు:09



## భరతమాత గీతం ఆవిష్కరణ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, నైతిక విలువలను పెంపొందించేలా గీతం : కలెక్టర్

02లో

## గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పనకు కృషి

### - ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 13 - ప్రజా జ్యోతి**

చిన్నముద్దునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గోదాములు,అగ్రి జెట్స్,మినరల్ వాటర్ ప్లాంట్ కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు రైతులకువసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని,రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాములు,వ్యవసాయ ఉత్పత్తులు నిలువ జోడించే కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ ప్రజలకు ఉపయోగపడే మినర ల్ వాటర్ ప్లాంట్ సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయనిన్నారు.చిన్నముద్దునూరు గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తూ,ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ రమణ రావు ,పి.ఏ.సి.ఎస్ చైర్మెన్ భాస్కర్ రెడ్డి,సర్పంచ్ రుక్సాన ఖదీర్ ఉప అధ్యక్షులు యాదయ్య మండల నాయకులు,సర్పంచ్,ఉప సర్పంచ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాక్సో కేసులో నిందితునికి 2 సంవత్సరాల జైలు

## -2,000 రూపాయల జరిమానా

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి)

పోక్సో కేసు నిందితులకు 02 సంవత్సరాల జైలు శిక్ష,2,000 ఫైన్ ను జిల్లా ఫోక్సొ కోర్ట్ స్పెషల్ జడ్జ్ నసీం సుల్తానా ఖరారు చేశారు. సాక్షాదారులతో నిందితుడికి శిక్ష పడేవిధంగా కృషిచేసిన అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టులో క్రైమ్ నెంబర్ 48/2024 పొక్సో మరియు 354 డి సెక్షన్ పొక్సో యాక్ట్ 2012 కేసు లో నిందితుడిగా ఉన్న గోనెల్ సాయికుమార్ నా/0 రాజు (25) వృత్తి కూలి గ్రామం బల్లాన్ పల్లి,తాడు రు మండలంకి ఫోక్సో కేసు సెక్షన్ 11 2012 లో 2 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 2000 వేల రూపాయలు జరిమానాను నాగర్ కర్నూల్ జిల్లా స్పెషల్ జడ్జి నసీం సుల్తానా విధించారు. ఈ కేసులో శిక్ష పడే విధంగా ప్రతిభచూపిన నాటి తాడూర్ ఎస్ఐ శ్రీనివాసులు,ప్రస్తుత ఎస్సై రాములు,స్పెషల్ పి.పి దామోదర్ రెడ్డి భరోసా లీగల్ ఆఫీసర్ గాయత్రి,కోర్టు మానిటరింగ్ అధికారి అభిషేక్ రెడ్డి ఎస్సై, కోర్ట్ లిజనింగ్ ఆఫీసర్ స్వామి,కోర్ట్ కానిస్టేబుల్స్ రాములు పిసి,నరేష్ మరియు ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డిలను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రశంసించారు.





# భరతమాత గీతం ఆవిష్కరణ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, నైతిక విలువలను పెంపొందించేలా గీతం : కలెక్టర్

మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

భావి భారత పౌరులైన విద్యార్థులకు భరతమాత, దేశభక్తి, జాతీయ సమైక్యత గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో రచయిత, గాయకుడు తిరుమల నాగేంద్ర రచించిన 'భరతమాత' గీతాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భావి తరాలైన విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావనతో పాటు నైతిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి గీతాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. రాబోయే తరాలకు ఈ గీతం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ గేయ రచయిత తిరుమల నాగేంద్రను అభినందించారు. విద్యార్థుల్లో దేశం పట్ల బాధ్యత, జాతీయ భావాలు పెంపొందించేలా సాహిత్యం, సంగీతం ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఏఏఓ దుంకుడు శ్రీనివాస్, కవి, రచయిత ఎం.ఎన్. విజయకుమార్, స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## : డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రీనివాసులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

కోయిల్‌కొండ మండలంలోని బూర్గుపల్లి, పార్వల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వల్ల వ్యాపించే అనేక వ్యాధులను నివారించవచ్చని డీఎంహెచ్ఓ తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందేలా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీలో డా. శంకర్, డా. శివకాంత్, సుభాష్ చంద్ర, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
14 శుక్రవారం, ఆగస్టు 2026

# కె.జి.బి.వి.ల్లో సివిల్ పనులను గడువులోగా పూర్తి చేయాలి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కె.జి.బి.వి.) చేపడుతున్న సివిల్ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో కె.జి.బి.వి.ల్లో చేపడుతున్న సివిల్ పనుల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఇ డబ్ల్యూ ఐ డి సి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, కె.జి.బి.వి. ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి,డ్రగ్స్ నిర్మూలనకు పోలీసుల ప్రత్యేక చర్యలు

**- డాగ్ స్క్వాడ్‌తో గ్రామాల్లో విస్తృత తనిఖీలు స్కూళ్లు, కిరాణా దుకాణాలు, హోటళ్లలో సోదాలు**

**- యువత భవిష్యత్తును కాపాడటమే ముఖ్య లక్ష్యం**

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 13:**

గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం ఉదయం జోగులాంబ గద్వాల పూడూరు ఎర్రవల్లి,విరపురం ఇతర గ్రామీణ ప్రాంతాల్లోగంజాయి,డ్రగ్స్ వినియోగం మరియు అక్రమ రవాణానుఅరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలుచేపట్టింది. ఇందులో భాగంగా డాగ్ స్క్వాడ్ సహాయంతో గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా స్కూలు విద్యార్థులు, యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ముందస్తు చర్యలుతీసుకోవడంతో పాటు, గ్రామాల్లో మత్తు పదార్థాల ఆనవాళ్లను గుర్తించి నిర్మూలించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా పోలీసులు తెలిపారు. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, హోటళ్లు,పాఠశాలలు తదితర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలునిర్వహించారు. విద్యార్థులు,యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.



# పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు






**చిన్నంబావి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు, అయ్యవారిపల్లి, లక్ష్మిపల్లి గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నిర్ధారణ క్షేత్ర సందర్శన నిర్వహించారు. కేంద్రం వనపర్తి సమన్వయకర్త, శాస్త్రవేత్త ఎన్.నవత, ఏఈఓ సుబహన్ పాష, చెరుకు క్షేత్ర అధికారి అప్సర్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో సాగవుతున్న మొక్కజొన్న, ఉల్లి, చెరకు, కంది పంటలను పరిశీలించారు. క్షేత్రాల్లో పంటల ఎదుగుదల, పోషక లోపాలు, కలుపు, చీడపీడల ఉనికి, నేల పరిస్థితులను పరిశీలించి రైతులతో చర్చించారు. మొక్కజొన్నలో కలుపు నివారణ, సమతుల్య పోషకాల వినియోగం, నానో ఎరువుల వాడకంపై సూచనలు చేశారు. పంట ఆరోగ్యాన్ని కాపాడేందుకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని సూచించారు. మొక్కజొన్నలో నానో యూరియా, నానో డీఏపీ వినియోగంపై నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరీక్షలను పరిశీలించారు. ప్రయోగాల్లో పంట ఎదుగుదల, ఎరువులకు పంట స్పందనను నమోదు చేశారు. నానో ఎరువులను సిఫారసు చేసిన మోతాదులో, పంట దశకు అనుగుణంగా వినియోగించాలని సూచించారు. కలుపు నివారణ మందులను పంట, కలుపు మొక్కల దశకు అనుగుణంగా మాత్రమే వాడాలని, మోతాదు, పిచికారీ సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఉల్లి, చెరకు, కంది పంటల్లోనూ అవసరమైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ పంటల్లో ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కారాలను సూచించారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా దిగుబడులు పెంచుకోవడంతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. శాస్త్రవేత్తలు వెంట వ్యవసాయ విస్తారనాధికారి, రైతులు, తదితరులు, ఉన్నారు.

# గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సౌకర్యాలు కల్పించాలి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

దేవరకద్ర మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ జూనియర్ కళాశాల, హాస్టల్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల, హాస్టల్‌లోని వంటగది పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మౌలిక వసతులు, హాస్టల్‌లోని వివిధ సేవలను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, విద్యా ప్రమాణాలు, హాస్టల్‌లో అందుతున్న సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలు, అవసరాలను తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించాలని,



హాస్టల్‌లో అవసరమైన మౌలిక వసతులను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల విద్యా, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో దేవరకద్ర ఎం.పి.ఓ, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కె.జి.బి.వి.ల్లో సివిల్ పనులను గడువులోగా పూర్తి చేయాలి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కె.జి.బి.వి.) చేపడుతున్న సివిల్ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో కె.జి.బి.వి.ల్లో చేపడుతున్న సివిల్ పనుల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఇ డబ్ల్యూ ఐ డి సి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, కె.జి.బి.వి. ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కొడంగల్ ఎత్తిపోతల పథకంలో అవకతవకలపై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట, వికారాబాద్ జిల్లాల పరిధిలో చేపడుతున్న మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల పథకంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలు, అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి లు గురువారం లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏం.ఎన్.కే.ఎల్.ఐ.ఎస్ లో ముఖ్యంగా నారాయణపేట మండలం పేరపల్ల గ్రామ శివారులో చేపట్టిన భూముల సేకరణలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెల్సుందని, ముఖ్యంగా దొంగ పాస్ బుక్ లతో నష్ట పరిహారం ఎత్తుకునేందుకు కాంగ్రెస్ నాయకులు పన్నాగం పొందేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పక్కా సమాచారం ఉందన్నారు. అంతే కాకుండా పేరపల్ల శివారులోని జయమ్మ చెరువులో నీరు నిల్వ చేయడం వల్ల కొంత మంది రైతులకు సంబంధించి భూములు కొల్పోకున్న, భూములు కోల్పోతున్నట్లు పేర్కొనడం, సర్వే నంబర్లు ఒక చోట ఉంటే భూములు ఒక చోట



ఉన్నట్లు అధికారులు చెప్పడం రైతులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్టు పనుల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విచారణలో అవినీతి, అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు తేలితే సంబంధిత అధికారులపై, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లోకాయుక్తను కోరినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ప్రతి రూపాయి ప్రజాధనం సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లోకాయుక్త విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాలని వారు కోరారు.

# వివాహేతర సంబంధంతో హత్య భార్యను హత్య చేసిన భర్త

**నగర్ కర్నూల్,ఆగస్ట్13 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం కోట్ర గ్రామానికి చెందిన వివాహిత దారుణ హత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోట్ర గ్రామానికి చెందిన నారుమళ్ల అనూష(22) కల్వకుర్తి పట్టణంలోని ఓ లేడీస్ కార్నర్‌లో పనిచేస్తోంది. ఆమె భర్త చెన్నయ్య ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఈ దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. అనూష గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తితో కొన్నేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది.



# ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గండేడ్ బీజేపీ నాయకులు

**గండిడ్ ప్రజాజ్యోతి:**

వికారాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డిని గండేడ్ మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గండేడ్ మండలానికి సంబంధించిన పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో చర్చించారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండేడ్ మండల బీజేపీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. శంకర్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, మండల ఉపాధ్యక్షులు భద్రేశ్వర్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కిషోర్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాసులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం పట్ల గండేడ్ మండల బీజేపీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.



# వాల్మీకి సంఘం నూతన కమిటీ ఏర్పాటు చిన్నంబావి

**చిన్నంబావి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో గురువారం వాల్మీకి సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. గత కమిటీ పదవీకాలం పూర్తికావడంతో నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన మండల అధ్యక్షుడిగా లక్ష్మీపల్లికి చెందిన మండ్ల స్వామినాయుడు, ఉపాధ్యక్షుడిగా పెద్దదగడకు చెందిన జింకల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా గడ్డబసాపురానికి చెందిన బి. రమేష్ ఎన్నికయ్యారు. ఇతర కార్యవర్గ సభ్యులను కూడా సభ్యులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాల్మీకి సంఘం ఐక్యతను కాపాడుతూ, సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల వాల్మీకి సంఘం సభ్యులను సమన్వయం చేసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘం నాయకులు, సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచి అభినందనలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కె. పెద్ద నరసింహ, టి. కిషోర్‌నాయుడు, రామకృష్ణ, కృపేందర్‌నాయుడు, వెంకటేష్, బాలకృష్ణ, జింకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



- శానాయపల్లి, అమ్మపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

గ్రామాల సర్వతోముఖాభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం రేవల్లి మండలం శానాయపల్లిలో నూతన గ్రామపంచాయతీ, మహిళా సమైక్య భవనాలను ప్రారంభించారు. మహిళా సంఘాలకు భవనం ఉపయోగకరంగా ఉంటుందని, మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. శానాయపల్లిలో మిద్దె శేషమ్మ, సవాయి రేణుక కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యమన్నారు. పెద్దమందడి మండలం అమ్మపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు పూర్తిచేసుకున్న పుట్టమాని రజితబాలరాజ్, శెట్టి జ్యోతిబస్వరాజ్, ఎం.సుజాతయాదయ్య, చిన్నగుంట రామేశ్వరమ్మఆంజనేయులు, బుడగ జంగం కృష్ణవేణిసీతారాములు కుటుంబాల గృహప్రవేశాల్లో



పాల్గొన్నారు. వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో తమ సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ప్రభుత్వ భవనాలు, మహిళా సంఘాల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కె వెంకటేష్, వైస్ చైర్మన్ మంద సత్యశిలారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే గిరిజనాభివృద్ధి సాధ్యం

- తండాలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం
- కర్ణమాయకుంట తండా అభివృద్ధికి మరిన్ని చర్యలు: ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

ఇందిరమ్మ రాజ్యంతోనే గిరిజనుల సమగ్ర అభివృద్ధి సాధ్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గోపాల్పేట మండలం కర్ణమాయకుంట తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ప్రజల సమక్షంలో భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పంచాయతీ భవనం కేవలం నిర్మాణం మాత్రమే కాదని, ప్రజలకు పాలనను మరింత చేరువ చేసే కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేసేందుకు గ్రామస్థాయిలో పటిష్ఠ పరిపాలన అవసరమన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తండాలు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ప్రాంతాలు బలోపేతమవుతాయని, గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కర్ణమాయకుంట తండా ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తండా పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాల్లో సేవలు పారదర్శకంగా, వేగంగా అందించాలి

## - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని మీ సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు పార దర్శకంగా, వేగంగా, నిబంధనల మేరకు అందిం చాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు గురువారం మీ సేవా కేంద్రాల నిర్వాహకులకు జిల్లా స్థాయి సమావేశం, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వైకల్య గుర్తింపు కార్డులు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, కార్మిక శాఖ సేవలపై నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు. దరఖాస్తులకు అవసరమైన పత్రాలు, ఆన్‌లైన్ విధానం, సేవల ప్రాసెసింగ్ తదితర అంశాలను అధికారులు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అదనంగా ప్రజల నుంచి ఎలాంటి మొత్తాన్ని వసూలు చేయరాదని ఖీమ్యా నాయక్ స్పష్టం చేశారు. ప్రతి సేవకు నిర్ణయించిన రుసుములను కేంద్రాల్లో స్పష్టంగా ప్రదర్శించాలని, ప్రతి లావాదేవీకి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆదేశించారు. మీ సేవా కేంద్రాలను పరిశుభ్రంగా, ప్రజలకు సౌకర్యవంతంగా నిర్వహిస్తూ పూర్తి పారదర్శకతతో సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక అధికారి, ఎలక్ట్రానిక్ జిల్లా మేనేజర్, మీ సేవ జిల్లా మేనేజర్ వెంకటేష్, తెలంగాణ ప్రభుత్వ సాంకేతిక సేవలు, టీఎస్‌ఆన్‌లైన్, డీఆర్‌డీఏ అధికారులు, సంబంధిత అధికారులు, మీ సేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# దేశభక్తిని చాటిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం




**వికారాబాద్, ప్రజాజ్యోతి:** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు యు. రమేష్ కుమార్, వనపర్తి జిల్లా ఇంచార్జి గిరామోని శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గండేడ్ మండల బీజేపీ అధ్యక్షులు కె. విజయ్ కుమార్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు ప్రభు నాయక్, ఎక్స్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేశం, గండేడ్ మండల బీజేపీ ఉపాధ్యక్షులు భద్రేశ్వర్, మండల కార్యదర్శి కాకి నరేష్, కోశాధికారి గిరామోని శ్రీనివాసులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కిషోర్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు . శంకర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఇంచార్జి గిరామోని శ్రీనివాసులు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమం మాత్రమే కాదని, దేశం పట్ల ప్రతి ఒక్కరిలో గౌరవం, బాధ్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే గొప్ప కార్యక్రమమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను నేటి తరం గుర్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించడం మనందరి బాధ్యత అని శ్రీనివాసులు పేర్కొన్నారు. దేశం కోసం పనిచేసే భావనతో యువత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలతో దేశభక్తిని చాటారు.

# ధన్వాడ గ్రామకంఠం భూములను సర్వే చేయాలి

## - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్




**ధన్వాడ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రామకంఠం భూములను రెవెన్యూ సర్వే అధికారులతో వెంటనే సర్వే చేయించాలని నారాయణపేట జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు గురువారం ధన్వాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ధన్వాడ గ్రామంలోని సర్వే నంబర్లు 283, 39, 41, 683, 599, 600, 131లో ఉన్న గ్రామకంఠం భూములపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భూములపై కబ్జాలకు సంబంధించి కూడా సమగ్రంగా విచారణ జరిపి, అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామకంఠం భూములను వ్యక్తుల పేర్లపై నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని వెంకటేష్ తెలిపారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ పార్టీ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు గ్రామపంచాయతీ కార్యదర్శిపై సమగ్ర విచారణ జరిపి, వెంటనే ధన్వాడ మండల కేంద్రం నుంచి సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యదర్శిపై చర్యలు తీసుకోకపోతే ధన్వాడ ఎంపీడీవో కార్యాలయం తహసీల్దార్ కార్యాలయం నారాయణపేట జిల్లా కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు గ్రామపంచాయతీ కార్యదర్శిపై హెచ్‌ఆర్‌సీలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మొగులయ్య జి రాజులయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రేవల్లి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రేవల్లి మండలం తలుపునూరులో నూతనంగా నిర్మించిన గోదాములను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన గాజుల కృష్ణయ్య నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొని, లబ్ధి దారులకు నూతన వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. రైతులు పండించిన పంటలను భద్రపరుచుకుని, మార్కెట్‌లో అనుకూల ధరలు లభించే వరకు నిల్వ చేసుకునేందుకు గోదాములు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల అవసరాల మేరకు ప్రభుత్వం మార్కెట్ యార్డులతో పాటు అనుబంధ గోదాముల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడితే రవాణా, నిల్వ, మార్కెటింగ్ పరంగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల

**- పంటల నిల్వకు గోదాములు..**
**రైతులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు**
**- ప్రతి అర్హ కుటుంబానికీ ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుకు భరోసా.. పేద కుటుంబానికి సొంత ఇల్లు.. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎక్కే వెంకటేష్, వైస్ చైర్మన్ సత్యశీలా రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ లోడే రఘు, సర్పంచ్ గౌండ్ల పావని, ఉప సర్పంచ్ మల్లేష్, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# మెడికల్ కాలేజీలో సదరం మూల్యాంకన కేంద్రం ప్రారంభం

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన సదరం (ూాణూ=జువీ) మూల్యాంకన కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ ప్రక్రియను మరింత సులభతరం చేసి,వారికి అవసరమైన ధ్రువపత్రాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రయోజనాలు సులభంగా అందేలా ఈ



**- దివ గాంగులకు మెరుగైన సేవలాం దించాలి**
**- ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి**




కేంద్రం ఎంతో ఉపయోగపడనుందన్నారు. ని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,వారికి అవసరమైన సేవలు వారి సమీపంలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ కేంద్రం ద్వారా దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను సూచించారు. దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వారికి మెరుగైన సేవలు అందించడమే ధ్యేయమని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని అ న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర , మున్సిపల్ కౌన్సిలర్లు అనంత అలివేలమ్మ,పడిగే శంకర్,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ సీఎంఆర్ డెలివరీని ఆగస్టు 31లోగా పూర్తి చేయాలి



- అదనపు కలెక్టర్ హరిప్రియ
- 95 శాతం పూర్తయింది..

మిగిలిన 5 శాతం డెలివరీపై రైస్ మిల్లర్లతో సమీక్ష

మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

రబీ 202425 సీజన్‌కు సంబంధించి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీని ఆగస్టు 31లోగా పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో రబీ 202425 సీజన్‌కు సంబంధించిన పెండింగ్ సీఎంఆర్ డెలివరీపై రైస్ మిల్లర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 95 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తయిందని, మిగిలిన 5 శాతం సీఎంఆర్ 9 మంది బాయిల్డ్ రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉందని అధికారులు సమావేశంలో వివరించారు. రబీ 202425 సీజన్ సీఎంఆర్ డెలివరీకి భారత ప్రభుత్వం ఆగస్టు 31 వరకు గడువు పొడిగించినందున, మిగిలిన సమయంలో మిల్లర్లు తమ మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా రోజుకు రెండు షిఫ్టుల్లో మిల్లింగ్ నిర్వహించి, పెండింగ్ సీఎంఆర్‌ను గడువులోగా పూర్తిగా డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ సీఎంఆర్‌ను త్వరగా పూర్తి చేసేందుకు బాయిల్డ్ రైస్‌కు బదులుగా రా రైస్ టార్గెట్ కేటాయిస్తే గడువులోగా డెలివరీ పూర్తి చేస్తామని కొంతమంది మిల్లర్లు సమావేశంలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రస్తుతం రా రైస్ టార్గెట్ మాత్రమే కేటాయించబడిందని, బాయిల్డ్ రైస్ టార్గెట్ కేటాయించే అవకాశం లేదని కమిషనర్ కార్యాలయం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని మిల్లర్లకు తెలిపారు. పెండింగ్ సీఎంఆర్ డెలివరీలో ఎలాంటి జాప్యం చేయకుండా ఆగస్టు 31లోపు మొత్తం సీఎంఆర్‌ను డెలివరీ చేసి డిఫాల్ట్ కాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, డీటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్), సంబంధిత రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# సైక్లింగ్‌తో ఆరోగ్యం, శారీరక దృఢత్వం




- కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ఆగస్టు 16న 'ఏం సీసీ ఫ్రీడం రైడ్2026'..

ముఖ్య అతిథిగా హాజరుకానున్న కలెక్టర్

మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

మహబూబ్‌నగర్ సైక్లింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆగస్టు 16న నిర్వహించనున్న ' ఏం సీసీ ఫ్రీడం రైడ్2026' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ క్లబ్ సభ్యులు గురువారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను కలెక్టర్‌కు క్లబ్ సభ్యులు వివరించారు. కార్యక్రమంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. సైక్లింగ్‌ను ప్రోత్సహించడంతో పాటు ప్రజలకు ఆరోగ్యం, శారీరక దృఢత్వంపై సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయడంలో క్లబ్ చేస్తున్న కృషిని అభినందించారు. మహబూబ్‌నగర్‌లో ఇలాంటి సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించడం ఇదే తొలిసారి అని ఏం సీసీ సభ్యులు తెలిపారు. సైక్లింగ్ వల్ల కలిగే ఆనందాన్ని, ఆరోగ్య ప్రయోజనాలను అనుభవించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏం సీసీ ఫ్రీడం రైడ్2026' ను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సైక్లింగ్ ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడటంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని, ప్రజల్లో సైక్లింగ్‌పై మరింత ఆసక్తి పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు వావిళ్ల వేణుగోపాల్ రెడ్డి, ఏఏఓ దుంకుడు శ్రీనివాస్, అనిరుధ్, శశాంక్, దిలీప్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం వ్యాపారి నుంచి ఫైన్ వసూల్

## - ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్

నాగర్ కర్నూల్ ఆగస్ట్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం బాణాల గ్రామానికి చెందిన కేతావత్ ధారాసింగ్ తండ్రి మత్రు బాణాల గ్రామానికి చెందిన బెల్లం వ్యాపారి13-3-2026 రోజున అక్రమ బెల్లం రవాణా చేస్తూ పట్టుబడగా, ఇతనికి బల్మూరు ఎమ్మార్వో ముందర బైండోవర్ చేయగా లక్ష రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా 2/7/2026 రోజున మళ్లీ బెల్లం సరఫరా చేస్తూ పట్టు బడిన విషయం విధితమే, మళ్లీ ఎమ్మార్వో ముందర బైండోవర్ చేయగా లక్ష రూపాయల జరిమానాలను కట్టించడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ నిషేధిత అక్రమ నల్లబెల్లం వ్యాపారం చేస్తూ, పట్టుబడిన ఎంతటి వారినైనను ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు

# ఇసుక అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

**మహబూబ్‌నగర్, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు తహసీల్దార్లు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించి సమాచారం లేదా ఫిర్యాదు అందిన వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం తహసీల్దార్లతో నిర్వహించిన వెబెక్స్ సమీక్షలో ఇసుక అక్రమ తవ్వకాలు, భూభారతి, సాదాబైనమా, మీసేవ, ప్రజాపాలన, కుటుంబ రిజిస్ట్రేషన్ల దరఖాస్తులు, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. కోయిల్‌కొండ, మూసాపేట, మిడ్జిల్, దేవరకద్ర, చిన్నచింతకుంట, జడ్చర్ల తదితర మండలాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, తరలింపుపై వచ్చిన ఫిర్యాదులు, నివేదికలను పరిశీలించారు. కోయిల్‌కొండ మండలం శివారం గ్రామంలో ఇసుక తవ్వకాల వల్ల ప్రభుత్వ భూమికి నష్టం జరిగినట్లు వచ్చిన నివేదికపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్రమ తవ్వకాలు గుర్తించిన వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మిడ్జిల్ మండలంలో సీజ్ చేసిన ఇసుకకు వెంటనే వేలం నిర్వహించాలని మైనింగ్ శాఖ అధికారులు, తహసీల్దార్‌ను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని సంబంధిత తహసీల్దార్లు స్వయంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని, అక్రమంగా తరలించిన ఇసుక వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి నిబంధనల ప్రకారం బాధ్యుల నుంచి రికవరీ చేయాలని సూచించారు.అవసరమైన చోట పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేసి, అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకునేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియాలో అక్రమ ఇసుక తవ్వకాలపై వార్తలు వచ్చినప్పుడు సంబంధిత తహసీల్దార్ వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, తీసుకున్న చర్యలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి పరిస్థితిని స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. అధికారులు ఒకరిపై మరొకరు బాధ్యతలు బదిలీ చేసుకునే పరిస్థితి ఉండకూడదని, తమ పరిధిలోని ప్రతి అంశంపై తహసీల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.

> - సమాచారం అందిన వెంటనే తనిఖీలు: కలెక్టర్ ఖుష్బూ గుప్తా
> - అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు.. బాధ్యుల నుంచి నష్టపరిహారం రికవరీ చేయాలి
> - పెండింగ్ రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి




### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక :

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం నుంచి 10 నుంచి 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను వెంటనే పంపాలని తహసీల్దార్లను ఆదేశించారు.

### గృహాల లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి:

అనంతరం జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షించారు. టూ-బీహెచ్‌కే గృహాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసి పెండింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్-1 జాబితాలోని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను హౌసింగ్ పీడీ కార్యాలయానికి పంపాలని సూచించారు. ప్రజాపాలన పోర్టల్‌లోని దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుని అర్హులను ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలుగా గుర్తించాలని తెలిపారు. గృహాల కేటాయింపులో ప్రభుత్వ మార్గదర్శకాలు, వర్గాల వారీ రిజర్వేషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న గృహాల ఎంపిక ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారుల జాబితాలను సంబంధిత హౌసింగ్ పీడీ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.

### 60 రోజులకు పైగా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి:

భూభారతి, సాదాబైనమా, రీసర్వే, నక్షా సర్వే, మీసేవ, కుటుంబ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భూభారతి పోర్టల్‌లో 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. సర్వేయర్ల కొరత, కోర్టు కేసులు, సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయిన దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, సాధ్యమైన వాటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. సర్వే సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ల్యాండ్ యాప్‌లోని జీపీఎస్ కోఆర్డినేట్ల ఆధారంగా స్కెచ్‌లు సిద్ధం చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. తహసీల్దార్లు తమ పరిధిలోని పెండింగ్ ఫైళ్లపై నిరంతరం ఫాలోఅప్ చేయడంతో పాటు కోర్టు కేసులకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పూర్తి వివరాలతో పంపాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ పనులు కొనసాగుతున్నప్పటికీ భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని నిర్లక్ష్యం చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

### రీసర్వే, కుటుంబ రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దృష్టి:

సాదాబైనమా దరఖాస్తుల పరిష్కారాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన కేసులను లిఖితపూర్వకంగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న గ్రామాల రీసర్వే పనులను వేగవంతం చేసి గ్రామ సరిహద్దుల నిర్ధారణ, ప్రభుత్వ భూముల డిమార్కేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కుటుంబ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. మరణించిన వ్యక్తుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం మాత్రమే కుటుంబ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్వో ఎ. నిర్మల, ఆర్డీఓ నవీన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ అశోక్, జిల్లా మైనింగ్ శాఖ అధికారులు, మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.